# తౌహీద్ –మొదటి స్థాయి – అభ్యాసాలు

( منهج التوحيد - المستوى الأول تمارين)

[ తెలుగు – Telugu – التلغو ]

المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالربوة – قسم التعليم


**అనువాదం :** ముహమ్మద్ కరీముల్లాహ్

**పునర్విమర్శ :** షేఖ్ నజీర్ అహ్మద్



2009 - 1430

islamhouse.com

# ( منهج التوحيد - المستوى الأول تمارين )

« باللغة التلغو »

المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالربوة – قسم التعليم

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نزير أحمد

2009 - 1430

islamhouse.com

بسم الله الرحمن الرحيم

# లా ఇలాహ ఇల్లల్లాహ్

**అర్థం:**

**1) సరైన అర్థం: లేరెవ్వరూ ఆరాధింపబడే అర్హత గలవారు, కాని ఒక్క అల్లాహ్ తప్ప**

**2) తప్పుడు అర్థాలు:**

- **'దేవుడెవ్వరూ లేరు, కాని అల్లాహ్ తప్ప'** ఇది యదార్థానికి, వాస్తవానికి వ్యతిరేకంగా ఉన్నది. కారణం అనేక మంది దేవుళ్ళు ఉండటం.
- **'అసలైన సృష్టికర్త ఎవ్వరూ లేరు, కాని అల్లాహ్ తప్ప'** ఇది మరొక వైపునున్న అల్లాహ్ యొక్క ఏకత్వాన్ని అంటే సార్వభౌమత్వాన్ని సూచిస్తున్నది.

**లా ఇలాహ ఇల్లల్లాహ్ అనే పవిత్ర వచనాన్ని ఒప్పుకోవటానికి షరతులు :**

1) **గ్రహించటం** - దాని అర్థాన్ని తెలుసుకోవటం, గ్రహించటం.

2) దృఢత్వం - దానిని దృఢంగా పట్టుకోవటం.

3) **స్వీకరణ** - దానిని మనస్ఫూర్తిగా స్వీకరించటం.

4) **సమర్పణ** - దానికి మనస్ఫూర్తిగా సమర్పించుకోవటం.

5) **సత్యం** - అది నిజమైనదని, సత్యమైనదని తెలుసుకోవటం.

6) **విధేయత** - దానికి విధేయత చూపటం

7) **భక్తి** - దానిని ప్రేమించటం, భక్తి చూపటం

8) **అవిశ్వాసం**-దానికి పూర్తి వ్యతిరేకమైన తవాగీత్ అంటే ఇతర ఆరాధ్యులన్నింటి పై అవిశ్వాసం చూపటం

**తవాగీత్:** ఆరాధింపబడటం, విధేయత చూపబడటం వంటి అల్లాహ్ యొక్క అర్హతలు (హక్కులు) ఇవ్వబడిన ఇతర ఆరాధ్యులు. ఇంకా విధేయత చూపబడటం లేక అనుసరింపబడటం వంటి మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క అర్హతలు (హక్కులు) ఇవ్వబడిన ఇతరలు.

# ముహమ్మదుర్రసూలుల్లాహ్

**అర్థం: ముహమ్మద్ అల్లాహ్ యొక్క సందేశహరుడు (దివ్యసందేశాన్ని అందజేసిన వారు)**

**ప్రవక్త ముహమ్మద్** సల్లల్లాహు అలైహి వసల్లం **పై మన కనీస బాధ్యత:**

1) ఆయనను విశ్వసించటం.

2) ఆయనను ఆదర్శప్రాయంగా తీసుకోవటం

3) ఆయనపై భక్తి చూపటం

4) ఆయన ఆదేశించిన విధంగా అల్లాహ్ ను ఆరాధించటం

5) ఆయనకు హాని కలిగించే విషయాల నుండి దూరంగా ఉండటం.అవమానం కలిగించే వాటి నుండి కూడా.

6) ఆయనపై సలాములు పంపటం.

بسم الله الرحمن الرحيم

# అత్తౌహీద్ (అల్లాహ్ యొక్క ఏకదైవత్వం)

**అర్థం:**

అల్లాహ్ యొక్క సార్వభౌమత్వాన్ని, ఆరాధ్యతను మరియు దివ్యనామాలను & గుణగణాలను విశ్వసించటం.

**అత్తౌహీద్ యొక్క విశేష ప్రయోజనాలు:**

1) స్వర్గంలో ప్రవేశించటానికి, నరకాన్ని తప్పించుకోవటానికి ఒక కారణమగును.

2) మంచి పనులు, పుణ్యకార్యాలు స్వీకరింపబడటానికి ఇది తప్పని సరి షరతు.

3) ఇది తప్పులను, పాపాలను తుడిచివేయును మరియు క్షమింపజేయును.

**అత్తౌహీద్ భాగాలు:**

1) **సార్వభౌమత్వం** - రుబూబియ్యహ్: దివ్యకార్యాలలో అల్లాహ్ యొక్క ఏకత్వం.

2) **ఆరాధ్యత** - ఉలూహియ్యహ్: మన ఆచరణలలో అల్లాహ్ యొక్క ఏకత్వం

3) **దివ్యనామాలు మరియు గుణగణాలు** - అస్మావసిఫ్ఫాత్: దివ్యనామాలలో మరియు గుణగణాలలో అల్లాహ్ యొక్క ఏకత్వం.

**అల్లాహ్ యొక్క దివ్యనామాల మరియు గుణగణాల నియమాలు:**

1) అత్యుత్తమమైన, అత్యున్నతమైన మరియు సంపూర్ణమైనవి.

2) తౌగిఫీయహ్ – పదాలను మరియు అర్థాలను ఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశాలలో తెలిపినట్లుగానే తీసుకోవలెను. వాటి ఇతర అర్థాలు తీయటానికి స్వంత తెలివితేటలను, లాజిక్ లను ఉపయోగించకూడదు.

3) వాటిని పోలినవేవీ లేవు.

4) వాటి అర్థాలు ప్రసిద్ధి చెందినవి కాని వాటి విధానం కాదు.

5) దివ్యనామాలలో మరియు వివరణలలో పోలిక అంటే ఆ పేరున్నతనితో మరియు అలా వివరింపబడిన దానితో పోలిక ఉన్నదని భావించకూడదు.

بسم الله الرحمن الرحيم

# హెూమ్ వర్క్ 2-1

**క్రింది వాటికి జవాబులు వ్రాయండి**

1) **లా ఇలాహ ఇల్లల్లాహ్ యొక్క సరైన అర్థాన్ని, రెండు తప్పుడు అర్థాలను మరియు అవి ఎందుకు తప్పో కారణాలు వ్రాయండి.**

| |
|---|
| |
| |
| |
| |
| |
| |

2) **ఇస్లాం నుండి బహిష్కరింపజేసేవి అంటే లా ఇలాహ్ ఇల్లల్లాహ్ ను వ్యతిరేకించేవి అనేకం ఉన్నాయి. అయితే వాటిలో ముఖ్యమైన పదింటిని వ్రాయండి.**

| | |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

**3) అల్లాహ్ అస్తిత్వాన్ని అంటే అల్లాహ్ ఉన్నాడని మనం ఎలా ఋజువు చేయగలం?**

| |
|---|
| |
| |
| |
| |
| |

మీ పేరు______________________మొబైల్ నెం.__________________తేదీ ____________

بسم الله الرحمن الرحيم

# తౌహీద్ x అల్ షిర్క్ (బహుదైవత్వం)

## లా ఇలాహ ఇల్లల్లాహ్:

**క్రింది షరతులతో దీనిని పలుకేవారు లాభం పొందుతారు.**

1) దాని అర్థం 2) దాని ఆచరణ 3) దానికి విరుద్ధమైన వాటి యొక్క బహిష్కరణ

## అర్థం:

**1) సరైన అర్థం:** లేదెవ్వరికీ ఆరాధింపబడే అర్హత, కాని ఒక్క అల్లాహ్ కు తప్ప.

**2) తప్పుడు అర్థం:**

- దేవుడెవ్వరూ లేరు అల్లాహ్ తప్ప – ఇది వాస్తవానికి వ్యతిరేకంగా ఉన్నది. ఎందుకంటే నూహ్ అలైహిస్సలాం కాలం నుండి అనేక (అసత్యపు) దేవుళ్ళు ఆరాధింపబడుతున్నారు. (అల్లాహ్ అనే ప్రత్యేక దివ్యనామానికి దేవుడనే పదం అనువాదం కాజాలదు)
- నిజమైన సృష్టికర్త ఎవ్వరూ లేరు అల్లాహ్ తప్ప – ఇది అల్లాహ్ యొక్క ఏకదైవత్వాన్ని గురించి నిర్వచించే మరొక అర్థం. ఇలాహ్ అంటే అరబీ భాషలో ఆరాధింపబడే వాడు (ఆరాధ్యుడు అని అర్థం అంతే కాని సృష్టించే వాడు (సృష్టికర్త) అని కాదు.

## తౌహీద్ లోని విభాగాలు: మూడు

1) **అర్రుబూబియ్యహ్ – సార్వభౌమత్వం:** తన యొక్క కార్యములలో కేవలం అల్లాహ్ కు మాత్రమే చెందిన ఏకైకత్వం.
2) **అల్ ఉలూహియ్యహ్ – ఆరాధన:** మన ఆచరణలలో కేవలం అల్లాహ్ కు మాత్రమే ప్రత్యేకించవలసిన ఏకైకత్వం.
3) **అస్మావసిఫ్ఫాత్ - దివ్యనామములు మరియు దివ్యగుణాలు:** తన యొక్క దివ్యమైన నామములలో మరియు గుణగణాలలో అల్లాహ్ యొక్క ఏకైకత్వం.

## ఇస్లాంను ఖండించే విరుద్ధమైన పద్ధతులు, దృక్పథములు:

---

1) షిర్క్ (బహుదైవత్వం – అల్లాహ్ యొక్క ఏకదైవత్వంలో భాగస్వామ్యం)

2) ఇతర సృష్టితాలను (సృష్టింపబడిన వాటిని) ఆరాధ్యులుగా చేసుకోవటం.

3) బహుదైవారాధకుడిని అవిశ్వాసుడిగా పరిగణింపకపోవటం.

4) ఇతర మార్గదర్శకత్వాల కంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క మార్గదర్శకత్వం అంత సమగ్రమైనది, సంపూర్ణమైనది, మెరుగైనది, ఖచ్ఛితమైనది, దోషరహితమైనది, పరిపూర్ణమైనది కాదని విశ్వసించటం.

5) ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా పంపబడిన వాటిలో దేనినైనా అసహ్యించుకోవటం, ద్వేషించటం, ఏవగించుకోవటం.

6) ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా పంపబడిన వాటిలో దేనినైనా ఎగతాళి చేయటం, అపహాస్యం చేయటం, పరిహాసం చేయటం, వెక్కిరించటం.

7) ఇంద్రజాలం, మంత్రవిద్య, మాయాజాలం

8) విశ్వాసులకు వ్యతిరేకంగా బహుదైవారాధకులకు తోడ్పటం, సహకరించటం, సహాయం చేయటం, సమర్థించటం, ప్రోత్సహించటం, మద్దతునివ్వటం.

9) ఇస్లామీయ ధర్మశాసన పరిధి బయట జీవించవచ్చని భావించటం.

10) అల్లాహ్ యొక్క దీన్ (ఇస్లాం ధర్మం) నుండి మరలిపోవటం.